



**శ్రీ నరేంద్ర మోది**

**గౌ॥ ప్రధాన మంత్రి**

# నవీన రైల్వే
# నవ తెలంగాణ

(2014 - 23*)









(మార్చి 2023* వరకు)



“ దేశం యొక్క దిశ రైల్వేతోనే...
ప్రగతి కూడా రైల్వేతోనే. ”

శ్రీ నరేంద్ర మోది
గౌ॥ ప్రధాన మంత్రి



सत्यमेव जयते

# ముందుమాట



## అరుణ్ కుమార్ జైన్

**జనరల్ మేనేజర్**
**దక్షిణ మధ్య రైల్వే**

భారతీయ రైల్వే దేశ పురోగతికి, ఆర్థిక మరియు పారిశ్రామిక ప్రగతిరథ చక్రాల కదలికకు జీవనరేఖగా ఉండడమే గాక, దేశ ప్రజలను అనుసంధానించడం ద్వారా వారి ఆకాంక్షలను నెరవేరుస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ రైల్వే అభివృద్ధి చెందడంతో పాటుగా ఒక అత్యంత ఆధునిక వ్యవస్థగా రూపుదిద్దుకోవడం ద్వారా దేశ ప్రజల జీవితాల్లో నాణ్యతతో కూడిన మార్పును తీసుకురావాలన్న భారతదేశ గౌ॥ ప్రధాన మంత్రి ఆకాంక్షలను నెరవేర్చే దిశగా చేపట్టిన చర్యలు ఊపందుకున్నాయి.

రైల్వే ప్రణాళికలను అమలు చేయడంలో భారతీయ రైల్వే తెలంగాణ రాష్ట్రానికి ఎల్లప్పుడూ ప్రత్యేక స్థానాన్ని కల్పిస్తోంది. జాతీయ అవసరాలను తీర్చడంతో పాటుగా రైల్వే సేవలను అమలుపరచడంలో ద్విముఖ వ్యూహంతో ముందుకు సాగుతోంది: తెలంగాణ రాష్ట్ర పరిధిలోని అన్ని ప్రాంతాలను కలుపుతూ రైల్వే నెట్‌వర్క్‌ను మెరుగుపరచడంతో పాటుగా దక్షిణ భారతదేశానికి ముఖద్వారమైన తెలంగాణ భారతీయ రైల్వేలో కీలకమైన పాత్రను పోషిస్తుంది.

గత 9 సంవత్సరాల కాలంలో, తెలంగాణ రాష్ట్రంలో రైల్వే అభివృద్ధి క్రమం ప్రధాన మైలురాళ్ళను అధిగమిస్తూ అత్యుత్తమ పని తీరుకు సాక్ష్యంగా నిలిచింది. గత 9 సంవత్సరాల కాలంలో అనగా, 2014-15 సంవత్సరంతో పోలిస్తే రూ.258 కోట్లుగా ఉన్న రైల్వే ప్రాజెక్టుల మూలధన పెట్టుబడులు 2023-24 సంవత్సరానికి 17 రెట్లకన్నా ఎక్కువగా రూ.4,418 కోట్లకు చేరుకున్నాయి. రైల్వే నెట్‌వర్క్‌లో 335 కిమీ. నూతన రైల్వే లైన్లు మరియు 239 కిమీ.ల డబ్లింగ్, ట్రిప్లింగ్ మరియు క్వాడ్రూప్లింగ్ లైన్లు నిర్మించబడినవి. ఈ మౌళిక సదుపాయాల పెంపుదలలో సామర్థ్య పెంపుతో పాటుగా ఇతర పనులు కూడా చేపట్టబడినవి.

తెలంగాణ రాష్ట్రంలో రైలు ప్రయాణం అత్యంత ఆహ్లాదకరంగా మరియు సౌకర్యవంతమైనదిగా రూపుదిద్దుకుంటూ సరికొత్త నిర్వచనాన్ని సంతరించుకుంది. రైల్వే స్టేషన్ల డిజిటలీకరణ, రైల్వే స్టేషన్లు మరియు రైళ్ళలో పరిశుభ్రతను గరిష్ట స్థాయిలో అమలు చేసేందుకు స్వచ్ఛ్ రైల్ - స్వచ్ఛ్ భారత్ వ్యవస్థ అమలు మరియు ప్రయాణికుల సౌకర్యాలు/వసతుల ప్రమాణాలను పెంపొందించడం మరియు స్టేషన్లను 'దివ్యాంగహితం'గా తీర్చిదిద్దడం వంటి చర్యలు తీసుకోబడినవి. రైల్వే ప్రణాళికల్లో భద్రత మరియు రక్షణ అనేవి మరో ప్రధానాంశం. ప్రతీ ప్రణాళిక అమలులోను పర్యావరణాన్ని పరిరక్షించడం, పర్యావరణహిత చర్యలను చేపట్టడం పై ప్రత్యేక శ్రద్ధ చూపబడుతోంది.


కోవిడ్-19 మహమ్మారి భారతీయ రైల్వేల సామర్థ్యానికి, దేశ పౌరులకు అతి పెద్ద సవాలును విసిరింది. ఈ విపత్కర పరిస్థితులను ఎదుర్కొని సరుకు రవాణాతో పాటుగా ప్రయాణికులను వారి వారి స్వస్థలాలకు చేర్చడమనే సవాలును భారతీయ రైల్వే విజయవంతంగా అధిగమించింది. మరోవైపు, రైళ్ళ రాకపోకలను నియంత్రిత విధానంలో నడిపే సమయాన్ని సద్వినియోగం చేసుకుని మౌళిక సదుపాయాల కల్పన మరియు ఇతర పనులను ఎటువంటి అవాంతరాలు లేకుండా చేపట్టబడి, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మరింత శక్తివంతంగా తీర్చిదిద్దబడినవి.


భారతీయ రైల్వే తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా అన్ని భవిష్యత్ ప్రణాళికల అమలు, వాటి సాకారాన్ని పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రజలు రానున్న కాలంలో రైల్వేల నుండి మరిన్ని అత్యుత్తమ ఫలితాలను ఆశించగలరు.

# మూలధన పెట్టుబడిలో వృద్ధి

➢ తెలంగాణలో 2014-15 సంవత్సరంతో పోలిస్తే 2023-24 సంవత్సరంలో రైల్వేల వార్షిక బడ్జెట్ గ్రాంట్ 17 రెట్లకన్నా ఎక్కువగా పెంచబడినది.

➢ గత 8 సంవత్సరాల (2014-23) సగటు బడ్జెట్ కేటాయింపుతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) బడ్జెట్ కేటాయింపు 152% పెరిగింది.




➢ వివిధ ప్రాజెక్టులకు కేటాయించబడిన బడ్జెట్ రాష్ట్రాలవారీగా విభజించబడనప్పటికీ ప్రాజెక్టువారీగా ప్రతిఫలింపబడినదని గమనించగలరు.




మౌలాలి – ఘట్‌కేసర్ నాలుగు లైన్ల లైను


# మౌలిక సౌకర్యాల కల్పనలో వృద్ధి




మంచిర్యాల మరియు పెద్దంపేటల మధ్య గోదావరి నది పై కొత్తగా నిర్మించబడిన మూడవ లైను

### గత 9 సంవత్సరాలలో పూర్తి చేయబడిన పనులు

- 335 కిమీ కొత్త రైల్వే లైన్లు పూర్తి చేయబడినవి
- 239 కిమీ డబ్లింగ్/ట్రిప్లింగ్/క్వాడ్రూప్లింగ్ పనులు చేయబడినవి
- 2009-14లో 15 కిమీల చొప్పున పూర్తి చేయబడిన కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుతో పోలిస్తే 2014-23 మధ్య కాలంలో సగటున సంవత్సరానికి 37 కిమీల నూతన రైల్వే లైన్లు ఏర్పాటు
- 2009-14లో 0 కిమీతో పోలిస్తే 2014-23 మధ్య కాలంలో డబ్లింగ్/ట్రిప్లింగ్/క్వాడ్రూప్లింగ్ రైల్వే లైన్లు సగటున సంవత్సరానికి 27 కిమీల మేరకు పూర్తి చేయబడినవి



# మౌలిక సౌకర్యాల కల్పనలో వృద్ధి

## పురోగతిలో ఉన్న పనులు


- రాష్ట్రంలో విద్యుదీకరించబడని రూట్లన్నింటినీ వేగవంతంగా విద్యుదీకరింపబడుచున్నవి



కరీంనగర్ – నిజామాబాద్ కొత్త రైల్వే లైనులో ప్రధానమైన వంతెన

## రైల్వే లైన్ల విద్యుదీకరణ

- సగటున సంవత్సరానికి 2009–14లో 41 కిమీ నుండి 2014–23లో సగటున సంవత్సరానికి 113 కిమీకు రైల్వే రూట్ల విద్యుదీకరణ పనులు చేయబడినవి.
- 2014 నుండి 1,019 రూటు కిమీలు విద్యుదీకరించబడింది.
- దీనికి అదనంగా 2014 నుండి 535 ట్రాక్ కిమీలు (రెండవ లైన్ & మూడవ లైన్) విద్యుదీకరించబడింది




## ప్రయోజనాలు

- అవాంతరాలు లేని అనుసంధానం
- రైళ్ళ వేగం మెరుగుదల
- పర్యావరణహితం
- తక్కువ ఇంధన వ్యయం




కొత్తగా విద్యుదీకరించబడిన మేడ్చల్ – బొల్లారం సెక్షను

# మౌలిక సౌకర్యాల కల్పనలో వృద్ధి

## 2014 సంవత్సరం నుండి పూర్తి చేయబడిన ప్రధాన ప్రాజెక్టులు

### కొత్త రైల్వే లైన్లు

- నిజామాబాద్ – లింగంపేట్ జగిత్యాల
- మేళ్ళచెరువు – మట్టంపల్లి – జాన్‌పహాడ్
- దేవరకద్ర – కృష్ణ (మునీరాబాద్ – మహబూబ్‌నగర్ ప్రాజెక్టులో భాగంగా తెలంగాణ పరిధి మొత్తం)
- తేలాపూర్ – రామచంద్రాపురం (ఎంఎంటిఎస్ ఫేజ్–2 ప్రాజెక్టులో భాగంగా)
- మనోహరాబాద్ – దుద్దెడ (మనోహరాబాద్ – కొత్తపల్లి ప్రాజెక్టులో భాగంగా)
- భద్రాచలం రోడ్ – సత్తుపల్లి
- అక్కనపేట్ – మెదక్

### డబ్లింగ్/ట్రిప్లింగ్/క్వాడ్రూప్లింగ్ రైల్వే లైన్లు

- బొల్లారం – మేడ్చల్ డబ్లింగ్
- ఫలక్‌నూమ – మహబూబ్‌నగర్ డబ్లింగ్
- రాఘవాపురం – పెద్దంపేట్ – మంచిర్యాల – మందమర్రి ట్రిప్లింగ్
- పోట్కపల్లి – ఉప్పల్ ట్రిప్లింగ్
- ఎర్రుపాలెం – గంగినేని ట్రిప్లింగ్
- మౌలాలి – ఘట్‌కేసర్ క్వాడ్రూప్లింగ్

### రైల్వే లైన్ల విద్యుదీకరణ

- ఉప్పల్ – మందమర్రి (3వ లైను)
- మల్కాజ్‌గిరి – మనోహరబాద్ (2వ లైన్‌లో సహా)
- చేగుంట – ఏదులాపూర్ (2వ లైన్‌తో సహా)
- పగిడిపల్లి – పొందుగుల
- పెద్దపల్లి – నిజామాబాద్
- తేలాపూర్ – రామచంద్రాపురం
- మట్టంపల్లి – విష్ణుపురం
- మౌలాలి – ఘట్‌కేసర్ (3వ & 4వ లైన్)
- వికారాబాద్ – మతలకుంట
- ఫలక్‌నూమ – మహబూబ్‌నగర్ (2వ లైన్‌తో సహా)
- మహబూబ్‌నగర్ – అలంపూర్ రోడ్
- గద్వాల్ – పాండురంగస్వామి రోడ్
- పింపల్‌కుట్టి – కొసాయి
- భద్రాచలం – సత్తుపల్లి (గూడ్స్ లైన్)
- ఎర్రుపాలెం – గంగినేని
- బాసర – మనోహరాబాద్
- జానకంపేట్ – బోధన్



తేలాపూర్ – రామచంద్రాపురం సెక్షనులో విద్యుదీకరణతో పాటుగా కొత్త రైల్వే లైను

# మౌలిక సౌకర్యాల కల్పనలో వృద్ధి



జక్లేర్ స్టేషన్ భవనం



ఆర్మూర్ స్టేషన్ వద్ద కొత్త రైల్వే లైను



తేలాపూర్ స్టేషన్ భవనం





మెదక్ రైల్వే స్టేషన్

## లెవెల్ క్రాసింగ్‌ల (ఎల్‌సి) తొలగింపు

- తెలంగాణ రాష్ట్రంలో భద్రతను పెంపొందించేందుకు ఏప్రిల్ 2014 నుండి మొత్తం 121 కాపలా లేని రైల్వే లెవెల్ క్రాసింగ్‌లను తొలగించడం జరిగింది
- కాపలాతో కూడిన ఎల్‌సి గేట్లు దశలవారీగా తొలగించబడుచున్నవి
- ఏప్రిల్ 2014 నుండి 174 కాపలా ఉన్న ఎల్‌సి గేట్లను తొలగించడం జరిగింది




యుఎంఎల్‌సిని తక్కువ ఎత్తుల గల సబ్‌వేగా మార్పు



# మౌలిక సౌకర్యాల కల్పనలో వృద్ధి

## రోడ్డు ఓవర్/ రోడ్డు అండర్ బ్రిడ్జిలు (ఆర్ఓబి/ఆర్‌యుబి)

- రోడ్డు పై ట్రాఫిక్ అవాంతరాలు లేకుండా సురక్షితంగా సాగేందుకు సౌకర్యం
- రైళ్ళ వేగం పెంపు మరియు మరింత సురక్షితమైన ప్రయాణం




### గత 9 సంవత్సరాలలో పూర్తి చేయబడిన ఆర్ఓబిలు

- 2014 – 23 మధ్య కాలంలో 38 ఆర్ఓబిలు పూర్తి చేయబడినవి



సికింద్రాబాద్ – బొల్లారం సెక్షనులో ఉత్తమ్‌నగర్ వద్ద ఆర్‌యుబి

# సామర్థ్యం వృద్ధి

**2014 నుండి చేపట్టబడిన పనులు**

- లింగంపల్లి స్టేషను వద్ద అదర్ ఎండ్ మెయింటెనెన్స్ (ఓఈఎం) సౌకర్యం ఏర్పాటు
- 260 లోకోల నిర్వహణ సామర్థ్యంతో లాలాగూడ ఎలక్ట్రిక్ లోకోషెడ్ అభివృద్ధి
- 175 లోకోలను నిర్వహణ సామర్థ్యంతో కాజీపేట ఎలక్ట్రిక్ లోకోషెడ్ అభివృద్ధి
- తడికలపూడి, మణుగూరు మరియు నస్కల్ వద్ద అదనపు లూప్ లైన్ల నిర్మాణం
- రామగుండం యార్డు వద్ద బైపాస్ లైన్ నిర్మాణం
- బొమ్మలపల్లి, మట్టంపల్లి మరియు రాయనగూడ వద్ద కొత్త క్రాసింగ్ స్టేషన్ల నిర్మాణం

- కాచిగూడ, సికింద్రాబాద్ & హైదరాబాద్ స్టేషన్ల వద్ద ఆటోమేటిక్ కోచ్ వాషింగ్ ప్లాంట్ ఏర్పాటు
- రామన్నపేట స్టేషను వద్ద స్టాండర్ లేఅవుట్ (రైళ్ళ ఆపరేషన్ మెరుగుదల)
- నిజామాబాద్ వద్ద షంటింగ్ నెక్‌నకు ప్లాట్‌ఫాం నెం.1 & 2ల అనుసంధానం
- సుల్తానాబాద్ స్టేషను వద్ద సరుకు లోడింగ్ కోసం సైడింగ్ లైన్ ప్రతిపాదన
- బాసర, గద్వాల, మౌలాలి, కేసముద్రం, శంకర్‌పల్లి మరియు నాగలపల్లి స్టేషన్లు ఆదర్శ స్టేషన్లుగా అభివృద్ధి
- సెక్షన్ సామర్థ్య పెంపు కోసం 8 సెక్షన్లలో ఇంటర్మీడియెట్ బ్లాక్ సిగ్నల్ (ఐబిఎస్)ల ఏర్పాటు
- సికింద్రాబాద్ మరియు కాచిగూడ స్టేషన్ల వద్ద క్విక్ వాటరింగ్ సిస్టం ఏర్పాటు



సికింద్రాబాద్, లాలాగూడ ఎలక్ట్రిక్ లోకోషెడ్ యొక్క 100వ డబ్ల్యు.ఎ.పి7 లోకోమోటివ్ "శతాశ్వ"



కాచిగూడ వద్ద ఆటోమేటిక్ కోచ్ వాషింగ్ ప్లాంట్

# సామర్థ్యం వృద్ధి

**2014 నుండి చేపట్టబడిన పనులు**

- సికింద్రాబాద్ స్టేషన్ వద్ద వాషింగ్ సైడింగ్ విస్తరించబడింది మరియు పూర్తి స్థాయి రేక్‌కు అనువైన విధంగా కామ్‌టెక్ డిజైన్‌తో అభివృద్ధి చేయబడింది.
- సికింద్రాబాద్ – కాజీపేట హైడెంసిటీ మార్గంలో మరియు కాజీపేట–విజయవాడ స్వర్ణ చతుర్భుజి మార్గంలో గరిష్ట వేగాన్ని గంటకి 130 కి.మీ.లకు పెంపు.
- ద.మ.రైలో మొదటిసారి మంచిర్యాల–పెద్దంపేట మధ్య 1 కిమీకు పైగా విస్తరించిన బలాస్ట్ పీఎస్‌సీ వంతెనపై గంటకు 100 కిమీ వేగంతో అనుమతి మంజూరు
- కవచ్ – భారతీయ రైల్వే స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన ఆటోమెటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్ ధర్మాబాద్ – కర్నూల్ టౌన్ మధ్య 63 స్టేషన్లను కవర్ చేస్తూ 822 కిమీల మేర ఏర్పాటు.




- మోటుమర్రి – విష్ణుపురం మధ్య రాఘాపురంలో మరియు డోర్నకల్ – కారేపల్లి మధ్య పోచారంలో బొగ్గు లోడింగ్ సెక్షన్‌లలో రెండు బ్లాక్ స్టేషన్ల ఏర్పాటు.
- ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ సిస్టమ్ తో భద్రాచలం రోడ్ బైపాస్ క్యాబిన్ ఏర్పాటు.
- సరుకు రవాణా కోసం ప్రధానంగా బొగ్గు రవాణ రైళ్ళ రాకపోకలు సజావుగ సాగడానికి విష్ణుపురం వైపు మొటుమర్రి స్టేషన్ వద్ద బైపాస్ లైన్ పూర్తిచేసి ప్రారంభించబడింది.
- లాలాగూడ వర్క్‌షాప్ ప్రారంభించిన నాటి నుండి మునుపెన్నడు లేని విధంగా అత్యధికంగా 2022–23 లో 1776 కోచ్‌ల వార్షిక పిఓహెచ్ ఔట్ టర్న్‌ను సాధించింది.
- సనత్‌నగర్ సరుకు రవాణా డిపో వద్ద బ్రేక్ వాన్స్ (బివిజెడ్ఐ) యొక్క ఇంటర్మీడియట్ ఓవర్‌హాలింగ్ (ఐఓహెచ్) ప్రారంభించబడింది




ట్రైన్ కొలిజన్ అవాయిడెన్స్ సిస్టమ్ (టికాస్)



గంటకు 130 కీమీల గరిష్ఠ వేగానికి అనుమతులు

# స్టేషన్ల పై దృష్టి

## స్టేషను భవనాల ముఖద్వారాలకు అభివృద్ధి పనులు




బాసర రైల్వే స్టేషను



లింగంపేట్ జగిత్యాల రైల్వే స్టేషను



జహీరాబాద్ రైల్వే స్టేషను




బిహెచ్ఈఎల్ హాల్ట్ స్టేషన్ భవనము



రామచంద్రాపురం రైల్వే స్టేషను




మహబూబ్‌నగర్ రైల్వే స్టేషను

# అభివృద్ధి చేయబడిన / కొత్తగా నిర్మించబడిన స్టేషన్లు

## స్టేషన్ భవనములు / ముఖద్వారాలకు అభివృద్ధి పనులు

➢ 2014–23 మధ్య కాలం 27 స్టేషన్ల వద్ద భవనాలకు / ముఖద్వారాలకు అభివృద్ధి పనులు




గద్వాల్ రైల్వే స్టేషను




వరంగల్ రైల్వే స్టేషను




మల్కాజ్‌గిరి రైల్వే స్టేషను

# స్టేషన్ పునరాభివృద్ధి

- రైల్వే మంత్రిత్వ శాఖ 'రైల్వే స్టేషన్‌ల పునరాభివృద్ధి' అనే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌ను చేపట్టింది. ఇందులో భాగంగా తెలంగాణలో ప్రపంచ స్థాయి సౌకర్యాలను సుందరమైన రూపంతో స్టేషన్‌లను తీర్చిదిద్దడంతో పాటు స్టేషన్‌లను అత్యాధునికంగా మార్చేందుకు చర్యలు చేపట్టింది. అక్టోబర్, 2022లో సికింద్రాబాద్ స్టేషన్‌ను అప్‌గ్రేడేషన్ చేసే ప్రక్రియను దక్షిణ మధ్య రైల్వే చేపట్టింది. ఈ ప్రాజెక్ట్ 36 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు అమలుకు దాదాపు రూ. 700 కోట్లు ఖర్చు అవుతోంది.





# చర్లపల్లి టెర్మినల్ అభివృద్ధి

- తెలంగాణ యొక్క రాజధాని నగర ప్రాంతంలో కొత్త మరియు ప్రత్యామ్నాయ కోచింగ్ టెర్మినల్‌గా అభివృద్ధి చేయడానికి చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను గుర్తించడం జరిగింది. ప్రయాణీకుల సౌకర్యాల సదుపాయంతో పాటు అనేక మౌలిక సదుపాయాల కల్పన కోసం దాదాపు 221 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయబడింది.



# అమృత్ భారత్ స్టేషన్ పునరాభివృద్ధి పథకం

- రైల్వే స్టేషన్ల ఆధునీకరణ కోసం "అమృత్ భారత్ స్టేషన్ పునరాభివృద్ధి పథకం" పేరుతో కొత్త విధానాన్ని రూపొందించింది. ఈ పథకం ద్వారా స్టేషన్ యొక్క అవసరాలు మరియు దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన స్టేషన్ల అభివృద్ధి పర్చేందుకు నిర్ణయించడం జరిగింది. ఇందుకోసం తెలంగాణలోని 35 స్టేషన్లను గుర్తించడంతో పాటు పనులు చేపట్టడం జరిగింది. ప్రస్తుతం ఆ పనులు కొనసాగుతున్నాయి.










# ప్రయాణికుల వసతులు

అపరిమిత బడ్జెట్‌తో ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, సబ్‌వేలు, ఎస్కలేటర్లు మరియు
ప్లాట్‌ఫాం పొడిగింపు తదితరాలు, ఇపుడు భద్రతాపరమైన అంశాలుగా పరిగణింపబడుచున్నవి

- ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు
- ఎస్కలేటర్లు
- లిఫ్టులు
- ప్లాట్‌ఫాం పొడిగింపులు

- **ప్రగతిలో ఉన్న పనులు**
- 4 లిఫ్టులు

**ప్రతిపాదనల్లో కలవి**

- 2 ఎస్కలేటర్లు
- 13 లిఫ్టులు

**గత 9 సంవత్సరాలలో**

- 39 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించబడినవి
- 17 ఎస్కలేటర్లు ఏర్పాటు చేయబడినవి
- 50 లిఫ్టులు ఏర్పాటు చేయబడినవి
- 79 ప్లాట్‌ఫాం ఎత్తు పెంపు/పొడిగింపులు పూర్తి చేయబడినవి




సీతాఫల్‌మండి స్టేషను వద్ద ప్లాట్‌ఫాం పొడిగింపు



నిజామాబాద్ రైల్వే స్టేషనులో లిఫ్టు



సికింద్రాబాద్ స్టేషను వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జి




కాచిగూడ స్టేషనులో సౌకర్యవంతమైన లాంజ్



సికింద్రాబాద్ స్టేషను వద్ద ఎస్కలేటర్

# ప్రయాణికుల భద్రత

- సికింద్రాబాద్ మరియు హైదరాబాద్ స్టేషన్ల వద్ద 133 కెమెరాలతో సహా సీసీటీవీ నిఘాతో సమగ్ర భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయబడినది
- 17 రైల్వే స్టేషన్లలో 313 సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయబడినవి
- నిర్భయ ఫండ్ క్రింద 34 స్టేషన్లలో 1,160 కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించబడినది







సికింద్రాబాద్ రైల్వే స్టేషనులో బాలల హెల్ప్‌డెస్క్




సికింద్రాబాద్ రైల్వే స్టేషనులో సిసి టివిల ద్వారా నిఘా

# ప్రయాణికుల భద్రత


### అపహరించబడి రికవరీ చేయబడిన బంగారు ఆభరణాల సగటు విలువ సంవత్సరానికి (₹ లక్షల్లో)




### దళారీల నుండి వసూలు చేయబడిన జరిమానా (₹ లక్షల్లో)





### మరచిపోయిన లగేజీని వాపసు చేసిన సగటు కేసుల సంఖ్య



# తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ఊతం: సరుకు రవాణా

- గత 8 సంవత్సరాలలో 9 ప్రయివేటు సైడింగ్‌లు ప్రారంభించబడినవి
  - మెస్సర్స్ కలబుర్గి సిమెంట్ ప్రయివేట్ లిమిటెడ్, తాండూరు
  - మెస్సర్స్ పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, తాండూరు
  - మెస్సర్స్ చెట్టినాడ్ సిమెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, తాండూరు
  - మెస్సర్స్ సాగర్ సిమెంట్స్ లిమిటెడ్, మట్టంపల్లి
  - మెస్సర్స్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, ఆసిఫాబాద్
  - మెస్సర్స్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, మంచిర్యాల
  - మెస్సర్స్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్, మంచిర్యాల
  - మెస్సర్స్ డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్, జాన్‌పహాడ్
  - మెస్సర్స్ రామగుండం ఫర్టిలైజర్స్ & కెమికల్స్ లిమిటెడ్, రామగుండం
- శంకర్‌పల్లి, నెక్కొండ మరియు నాగిరెడ్డిపల్లి, కౌకుంట్ల స్టేషన్లలో కొత్త సరుకు రవాణా టర్మినళ్ళు ప్రారంభించబడినవి
- జాన్‌పహాడ్, భద్రాచలం రోడ్, సదాశివపేట రోడ్, మేడ్చల్, బొల్లారం, డిచ్‌పల్లి, మఠంపల్లి, గజ్వేల్, మణుగూరు, హసన్‌పర్తి రోడ్ మరియు మెదక్ వంటి ఈ 11 స్టేషన్లలో నూతనంగా సరుకు రవాణా కోసం ఏర్పాట్లు చేయబడినవి






శంకర్‌పల్లి స్టేషను వద్ద ప్రయివేటు సరుకు రవాణా టర్మినల్


మెస్సర్స్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్, మంచిర్యాల

# కోవిడ్–19 సమయంలో సరుకు రవాణా చొరవలు

- లాక్‌డౌన్ సమయంలో దేశవ్యాప్తంగా నిత్యావసర సరుకులను నిరంతరాయంగా సరఫరా చేసేందుకు సరుకు రవాణా రైళ్ళు నడుపబడినవి
- ఏప్రిల్ 2020 నుండి తెలంగాణ నుండి దేశంలోని వివిధ ప్రాంతాలకు 10 మిలియన్ టన్నుల ఆహారధాన్యాల సరఫరా
- నిజామాబాద్ మరియు వరంగల్ నుండి బంగ్లాదేశ్ రైల్వేలకు 13 రైళ్ళలో పసుపు & ఎండు మిరపల రవాణా
- ఆహారధాన్యాల వేగవంతమైన రవాణా కోసం రెండు రైళ్ళ అనుసంధానంతో 'జై కిసాన్' రైళ్ళ ద్వారా రవాణా
- తెలంగాణ నుండి 44 'జై కిసాన్' ప్రత్యేక రైళ్ళు నడుపబడినవి
- తెలంగాణలోని రెండు ప్రయివేటు టర్మినల్‌ల నుండి తమిళనాడు రాష్ట్రానికి ఆహారధాన్యాల రవాణా
- భారతీయ రైల్వేల్లోనే మొదటిసారిగా తెలంగాణ నుండి చిన్న సన్నకారు సరుకు రవాణాదారుల కోసం "కార్గో ఎక్స్‌ప్రెస్" లను ప్రవేశపెట్టడం జరిగింది
- ఇందులో భాగంగా, తెలంగాణ రాష్ట్రంలోని సనత్‌నగర్ నుండి న్యూఢిల్లీలోని ఆదర్శనగర్‌కు సమయసారణితో కూడిన సరుకు రవాణా రైళ్ళు నడుపబడినవి
- ద.మ.రై ద్వారా మొదటి సారిగా సుదూర ప్రాంతమైన త్రిపురలోని జిరానియాకు జహిరాబాద్ నుండి ఆటోమొబైల్స్ రవాణా



నిజామాబాద్ నుండి బంగ్లాదేశ్‌కు ఎండుమిరప లోడింగ్




తెలంగాణలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నుండి ఫ్లైయాష్ లోడింగ్

# ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్

- తెలంగాణలోని సనత్‌నగర్‌కు దేశంలోని తూర్పు మరియు పశ్చిమ ప్రాంతాల నుండి 200కు పైగా ట్యాంకర్లలో 4,056 ఎమ్‌టీల ద్రవ రూప వైద్య ఆక్సిజన్ సరఫరా చేయబడింది.



# కోవిడ్-19 సమయంలో పార్సిల్ రవాణా

- వరంగల్ నుండి తెలంగాణ మొదటి కిసాన్ రైలు ప్రారంభం
- 67 కిసాన్ రైళ్ల ద్వారా 30,473 టన్నుల వ్యవసాయ ఉత్పత్తుల రవాణా
- ప్రత్యేక రైళ్ళలో ఎస్ఎల్ఆర్ల ద్వారా పార్సిల్ రవాణాతో పాటు 312 సమయసారణి పార్సిల్ రైళ్ళ ద్వారా రవాణా
- దేశంలోని వివిధ ప్రాంతాలకు 2,05,259 టన్నుల పార్సిల్ రవాణ
- హైదరాబాద్ సబర్బ్ పరిధిలో మేడ్చల్ రైల్వే స్టేషన్ లో పార్సిల్ రవాణా ప్రారంభం
- తెలంగాణాలో కాచిగూడ నుండి న్యూగౌహతి వరకు వీక్లీ పార్సిల్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం మరియు పార్సిల్ వినియోగదారుల ప్రయోజనాల కోసం అధిక సామర్థ్యం గల నూతన ఎల్‌హెచ్‌బి పార్సిల్ వ్యాన్‌లను ప్రవేశపెట్టారు.





# శ్రామిక్ ప్రత్యేక రైళ్ళు

- భారతీయ రైల్వేల్లోనే మొదటి శ్రామిక్ ప్రత్యేక రైలు తెలంగాణలోని లింగంపల్లి నుండి జార్ఖండ్‌లోని హతియా స్టేషనుకు నడుపబడినది
- 14 స్టేషన్ల నుండి 151 శ్రామిక్ ప్రత్యేక రైళ్ళు నడుపబడి 1,87,303 మంది ప్రయాణికులను దేశంలోని వివిధ ప్రాంతాలకు చేరవేయడం జరిగింది

**14** స్టేషన్లు | **151** రైళ్ళు | **1,87,303** మంది ప్రయాణికులు




- తెలంగాణలో 12 గంటల వ్యవధిలో 40 శ్రామిక్ ప్రత్యేక రైళ్ళు బయలుదేరడం ఓ రికార్డు (మే 23 సా॥ 4.00 గం॥ల నుండి మే 24, 2020 ఉ॥ 4.00 గం॥ల వరకు)




# కోవిడ్-19 సమయంలో మౌలిక సౌకర్యాల నిర్వహణ



కాజీపేటలో సిసర్స్ క్రాసింగ్

- 42 ప్రదేశాలలో వంతెనల పునర్నిర్మాణం లేదా పునర్వ్యవస్థీకరణ లేదా మరమ్మతు పనులు చేపట్టబడినవి
- కాజీపేట యార్డులో ఉడెన్ సిసర్స్ లేఅవుట్‌ను సిఎంఎస్ క్రాసింగ్‌లతో సహా ప్రత్యేకంగా రూపొందించబడిన పిఎస్‌సీ స్లీపర్ లేఅవుట్‌తో మార్పు చేయబడినవి
- షాద్‌నగర్, బాలానగర్ మరియు గొల్లపల్లి స్టేషన్ల వద్ద సెంట్రలైజ్డ్ ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ మరియు డబుల్ డిస్టెంట్ సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేయబడినది

### ట్రాక్ నిర్వహణ పనులు

- తెలంగాణ రాష్ట్రంలో భద్రతను పెంపొందించేందుకు కోవిడ్-19 విపత్తు సమయాన్ని, రైళ్ళ రాకపోకల తగ్గింపును అవకాశంగా మార్చుకొని ట్రాక్ నిర్వహణ పనులు వేగవంతంగా పూర్తిచేయబడినవి
- తెలంగాణ రాష్ట్రంలో చేపట్టబడిన ట్రాక్ నిర్వహణ పనులు యావత్ భారతీయ రైల్వేలోనే అత్యుత్తమమైనవిగా నిలిచినవి

**తెలంగాణలో ట్రాక్ నిర్వహణ పనులు**

| వ.నెం. | పని పేరు | 2020-21 పొడవు (కిమీ.లలో) | 2020-21 పాయింట్లు (నెం.లలో) | 2021-22 పొడవు (కిమీ.లలో) | 2021-22 పాయింట్లు (నెం.లలో) |
|---|---|---|---|---|---|
| 1 | ప్లెయిన్ ప్యాకింగ్ (3X, CSM, WST) | 5,007 | - | 5,027 | - |
| 2 | టర్నవుట్ ప్యాకింగ్ (యూనిమాట్) | - | 2,232 | - | 1,745 |
| 3 | బల్లాస్ట్ క్లీనింగ్ మెషీన్ (ప్లెయిన్ ట్రాక్) | 306 | - | 242 | - |
| 4 | పిక్యూఆర్ఎస్ పనులు | 27 | - | 20 | - |
| 5 | టి-28 పనులు | - | 135 | - | 142 |



ఉందానగర్ వద్ద ఆర్‌యుబి



ట్రాక్ నిర్వహణ పనులు

# క్వారంటైన్/ఐసోలేషన్ బోగీలు

- కోవిడ్-19 నేపథ్యంలో క్వారంటైన్/ఐసోలేషన్ అవసరాలను తీర్చేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ సలహా మేరకు జోన్ రైలు బోగీలను క్వారంటైన్/ఐసోలేషన్ బోగీలుగా మార్పు చేసింది
- తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వర్క్‌షాప్‌లు / డిపోలు 236 బోగీలను క్వారంటైన్ / ఐసోలేషన్ బోగీలుగా మార్పు చేసినవి




క్వారంటైన్/ఐసోలేషన్ బోగీలు

# రైల్వే ఆస్పత్రుల్లో కోవిడ్ వార్డుల ఏర్పాటు

- కోవిడ్-19 స్వల్ప లక్షణాలతో బాధపడుతున్న రైల్వే ఉద్యోగులు, పదవీవిరమణ పొందిన ఉద్యోగులు మరియు వారి లబ్దిదారులకు తెలంగాణ రాష్ట్రంలోని లాలాగూడ కేంద్రీయ ఆస్పత్రి మరియు కాజీపేట రైల్వే పాలీ క్లినిక్‌లు కోవిడ్ కేర్ ఆస్పత్రులుగా గుర్తింపబడినవి
- లాలాగూడ రైల్వే ఆస్పత్రిలో 142 పడకలు ఏర్పాటు చేయబడినవి
- కాజీపేట్ రైల్వే పాలీ క్లినిక్‌లో 30 పడకలు ఏర్పాటు చేయబడినవి
- దీనికి అదనంగా, తెలంగాణవ్యాప్తంగా 11 ప్రదేశాలలో 329 క్వారంటైన్ పడకలు ఏర్పాటు చేయబడినవి
- లాలాగూడ సెంట్రల్ ఆసుపత్రి వద్ద (ప్రతి నిమిషానికి 500 లీటర్ల సామర్థ్యం గల), కాజీపేట సబ్ డివిజనల్ ఆసుపత్రిలో (ప్రతి నిమిషానికి 150 లీటర్ల సామర్థ్యం గల), మెట్టుగూడ రైల్ కల్యాన్ వద్ద (ప్రతి నిమిషానికి 150 లీటర్ల సామర్థ్యం గల) ఆక్సిజన్ ఉత్పాదక ప్లాంట్ల ఏర్పాటు.



ఐసోలేషన్ వార్డులు



క్వారంటైన్ వార్డులు

# డిజిటల్ రైలు – డిజిటల్ ఇండియా

### వేగవంతమైన మరియు ఉచిత వై-ఫై

- హాల్ట్ స్టేషన్లు మినహా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రైల్వే స్టేషన్లలో ఉచిత హైస్పీడ్ వై-ఫై సౌకర్యాన్ని కల్పించడం జరిగింది
- గత 9 సంవత్సరాలలో తెలంగాణలో 174 స్టేషన్లలో ఉచిత వై-ఫై సౌకర్యం కల్పించబడినది

### డిజిపే స్టేషన్లు

- కాచిగూడ, హైదరాబాద్, సికింద్రాబాద్ మరియు బాసర, ఈ 4 స్టేషన్లు సంపూర్ణంగా డిజిపే స్టేషన్లుగా మార్పు చేయబడినవి
- అన్ని టిక్కెట్ కౌంటర్లలో భీమ్/ రూపే/ డెబిట్ కార్డులు/ఇ-వ్యాలెట్లు మొదలగు వాని ద్వారా నగదురహిత లావాదేవీలు

### యుటిఎస్ యాప్

- పాన్ ఇండియా స్థాయిలో ఏ స్టేషను నుండి మరే స్టేషనుకైనా అన్‌రిజర్వ్‌డ్ టికెట్, ప్లాట్‌ఫాం టిక్కెట్లు, సీజన్ టిక్కెట్లుతో సహా నగదురహితంగా యుటిఎస్ యాప్ ద్వారా టిక్కెట్లును పొందవచ్చు

### ఎటివిఎమ్‌లలో క్యూఆర్ కోడ్ ద్వారా చార్జీల చెల్లింపు

- ఆటోమెటిక్ టికెట్ వెండింగ్ మిషన్ (ఎటివిఎమ్) ద్వారా టికెట్ల కొనుగోలుకు క్యూఆర్ కోడ్ ద్వారా చార్జీల చెల్లింపు విధానం ప్రారంభం











# స్వచ్ఛ రైలు – స్వచ్ఛ భారత్

- 34 జతల రైళ్ళలో ఆన్-బోర్డు హౌస్ కీపింగ్ సేవలు లభ్యంగా గలవు
- 14 స్టేషన్లలో యాంత్రిక క్లీనింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి
- సికింద్రాబాద్ స్టేషను వద్ద క్లీన్ ట్రైన్ స్టేషను (సిటిఎస్) వ్యవస్థ గలదు
- 3 కోచింగ్ డిపోలలో కోచుల మెకనైజ్డ్ క్లీనింగ్ సౌకర్యం అందుబాటులో ఉంది
- పర్యావరణ పరిరక్షణ నిర్వహణకు గుర్తింపుగా తెలంగాణకు సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌చే గుర్తించబడిన 16 స్టేషన్లు అన్నీ ఐఎస్ఓ 14001 సర్టిఫికెట్ పొందాయి
- 22 స్టేషన్లలో ప్లాస్టిక్ సీసాల క్రషింగ్ యంత్రాల ఏర్పాటు



సికింద్రాబాద్ స్టేషన్‌లో మెకనైజ్డ్ క్లీనింగ్




వికారాబాద్ స్టేషను వద్ద మెకనైజ్డ్ క్లీనింగ్



సికింద్రాబాద్ వద్ద 'క్లీన్ ట్రైన్ స్టేషను' వ్యవస్థ



ఆన్-బోర్డ్ హౌస్‌కీపింగ్

# పర్యావరణహిత చర్యలు



కాచిగూడ స్టేషనులో పైకప్పు పై సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు



రైల్వే అకౌంట్స్ (సి-తార) సికింద్రాబాద్ వద్ద సెంట్రలైజ్డ్ ట్రైనింగ్ అకాడమి పై కప్పు పై సౌర విద్యుత్ మరియు పవన విద్యుత్ ఫలకాల ఏర్పాటు

**సౌర విద్యుత్ పొదుపు చర్యలు**

- దాదాపు 284 ప్రదేశాలలో 5.6 మెగావాట్ల సామర్థ్యం గల సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు

**సౌర విద్యుత్ చొరవలు**

- కామారెడ్డి స్టేషనులో బుకింగ్ కార్యాలయ భవనానికి సౌర ఫలకాల పైకప్పు ఏర్పాటు మరియు లింగంపల్లిలో సోలార్ సిఓపి ఏర్పాటు

**ఎల్ఈడీ పరికరాలు**

- తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రైల్వే స్టేషన్లు, రైల్వే కాలనీలు, వీధి దీపాలు, ఎల్‌సి గేటు మొ॥ వాటిలో ఎల్ఈడి దీపాల అమరిక

**డేలైట్ పైప్ టెక్నాలజీ**

- 286 ప్రదేశాలలో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ డే లైట్ పైప్ సాంకేతికత ఏర్పాటు

**ఎనర్జీ న్యూట్రల్ స్టేషన్లు**

- 11 స్టేషన్లు ఎనర్జీ న్యూట్రల్‌గా మార్పు

**మురుగునీటి శుద్ధి**


- కాజీపేట మరియు జహీరాబాద్ వద్ద ఏర్పాటు
- **మురుగు శుద్ధి ప్లాంట్లు**
- లాలాగూడ వర్క్‌షాపు మరియు కాజీపేట డీజిల్ లోకోషెడ్ వద్ద ఏర్పాటు

**నీటి రీసైక్లింగ్ ప్లాంట్లు**

- ఈ క్రింది ప్రదేశాలలో రీసైక్లింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేయబడినవి : సికింద్రాబాద్, కాచిగూడ, హైదరాబాద్, లాలాగూడ సెంట్రల్ ఆసుపత్రి, రైల్ నిలయం, లాలాగూడ వర్క్‌షాపు

**వ్యర్థాలను కంపోస్ట్ చేసే ప్లాంటు**

- హైదరాబాద్, కాచిగూడ మరియు కాజీపేట స్టేషన్లలో ఏర్పాటు






బేగంపేట రైల్వే స్టేషన్‌లో ఎల్ఈడి దీపాలకాంతులు



కాచిగూడ వద్ద నీటి రీసైక్లింగ్ వ్యవస్థ

# పర్యావరణహిత చర్యలు

## కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (ఐజిబిసి-సిఐఐ) యొక్క ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ గ్రీన్-కో సర్టిఫికేషన్ అవార్డు


సికింద్రాబాద్ స్టేషన్ – "ప్లాటినం రేటింగ్"



హైదరాబాద్ స్టేషన్ – "ప్లాటినం రేటింగ్"


కాచిగూడ స్టేషన్ – "గోల్డ్ రేటింగ్"


రైల్ నిలయం – "గోల్డ్ రేటింగ్"


సూపర్‌వైజర్స్ ట్రైనింగ్ సెంటర్
"గోల్డ్ రేటింగ్"


హైదరాబాద్ భవన్
"గోల్డ్ రేటింగ్"


రైల్ నిర్మాణ్ నిలయం
"గోల్డ్ రేటింగ్"



డీజిల్ లోకో షెడ్, మౌలాలి – "గోల్డ్ రేటింగ్"



డీజిల్ లోకో షెడ్, కాజీపేట్ – "గోల్డ్ రేటింగ్"


స్టోర్స్ డిపో, మెట్టుగూడ
"సిల్వర్ రేటింగ్"



క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ
"సిల్వర్ రేటింగ్"



ఎలక్ట్రిక్ లోకో షెడ్, కాజీపేట్
"సిల్వర్ రేటింగ్"

# భవిష్యత్ ప్రణాళిక

## 2014కి ముందు మంజూరయిన ముఖ్యమైన ప్రాజెక్టుల పురోగతి

### కొత్త లైన్ ప్రాజెక్టులు

| వ.నెం. | ప్రాజెక్టు పేరు | విలువ (₹ కోట్లలో) | పొడవు కిమీ.లలో | ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి |
|---|---|---|---|---|
| 1 | భద్రాచలం - కొవ్వూరు | 923 | 151 | మంజూరు చేయబడినది |
| 2 | కొండపల్లి - కొత్తగూడెం | 616 | 125 | మంజూరు చేయబడినది |
| 3 | దేవరకద్ర - కృష్ణ (మునీరాబాద్-మహబూబ్‌నగర్ భాగం) | 243 | 66 | పూర్తి చేయబడినది (తెలంగాణ భాగం) |
| 4 | మనోహరాబాద్ - కొత్తపల్లి | 1,160 | 151 | 65 కిమీ. పూర్తి చేయబడినది |
| 5 | భద్రాచలం రోడ్ - సత్తుపల్లి | 928 | 57 | పూర్తి చేయబడినది |
| 6 | అక్కన్నపేట్ - మెదక్ | 118 | 17 | పూర్తి చేయబడినది |
| 7 | మణుగూరు - రామగుండం | 1,112 | 200 | మంజూరు చేయబడినది |
| 8 | ఎంఎంటిఎస్ - ఫేజ్ 2 | 817 | 84 | 57 కిమీ. పూర్తి చేయబడినది |
| 9 | మాచర్ల - నల్గొండ | 458 | 92 | మంజూరు చేయబడినది |

### డబ్లింగ్, మూడవ లైన్ మరియు విద్యుదీకరణ ప్రాజెక్టులు

| వ.నెం. | ప్రాజెక్టు పేరు | విలువ (₹ కోట్లలో) | పొడవు కిమీ.లలో | ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి |
|---|---|---|---|---|
| 1 | కాజీపేట - విజయవాడ (3వ లైను మరియు విద్యుదీకరణ) | 1,820 | 220 | పురోగతిలో ఉన్నది |
| 2. | మంచిర్యాల-పెద్దంపేట (3వ లైన్ మరియు విద్యుదీకరణ) | 117 | 09 | పూర్తి చేయబడింది |



ఎంఎంటిఎస్ ఫేజ్ 2 ప్రాజెక్టు పనులు, హైదరాబాదు

# భవిష్యత్ ప్రణాళిక

## 2014 నుండి మంజూరు చేయబడిన ప్రాజెక్టుల పురోగతి

### కొత్త లైన్ల ప్రాజెక్టులు

| వ.నెం. | ప్రాజెక్టు పేరు | విలువ (₹ కోట్లలో) | పొడవు కి.మీ.లలో | ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి |
|---|---|---|---|---|
| 1 | ఎంఎంటిఎస్ ఫేజ్-2 - యాదాద్రి వరకు | 412 | 35 | మంజూరు చేయబడినది |

### డబ్లింగ్ మరియు మూడవ లైను ప్రాజెక్టులు

| వ.నెం. | ప్రాజెక్టు పేరు | విలువ (₹ కోట్లలో) | పొడవు కి.మీ.లలో | ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి |
|---|---|---|---|---|
| 1 | కాజీపేట - బల్లార్షా (మూడవ లైను) | 2,020 | 202 | 61 కిమీ పూర్తి |
| 2 | కాజీపేట బైపాస్ | 499 | 30 | పురోగతిలో ఉన్నది |
| 3 | సికింద్రాబాద్ - మహబూబ్‌నగర్ | 774 | 85 | పూర్తి చేయబడినది |
| 4 | ధర్మాబాద్-ఆలంపూర్ రోడ్ అకోలా-డోన్‌లో భాగం (బొల్లారం - మహబూబ్‌నగర్ మినహాయించి) | 3,940 | 394 | 2020లో మంజూరు చేయబడినది |
| 5 | బీబీనగర్ - పొందుగుల (బీబీనగర్ - గుంటూరులో భాగం) | 1,430 | 143 | 2020లో మంజూరు చేయబడినది |



మనోహరబాద్ - కొత్తపల్లి మధ్య పురోగతిలోఉన్న కొత్తరైల్వే లైన్ పనులు

### విద్యుదీకరణ ప్రాజెక్టులు

| వ.నెం. | ప్రాజెక్టు పేరు | విలువ (` కోట్లలో) | పొడవు కి.మీ.లలో | ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి |
|---|---|---|---|---|
| 1 | పెద్దపల్లి - మొర్తాడ్ | 135 | 133 | పూర్తి చేయబడినది |
| 2 | నల్లపాడు - పగిడిపల్లి | 374 | 285 | పూర్తి చేయబడినది |
| 3 | మొర్తాడ్ - నిజామాబాద్ | 50 | 45 | పూర్తి చేయబడినది |
| 4 | వికారాబాద్ - బీదర్ | 269 | 262 | పూర్తి చేయబడినది |
| 5 | గద్వాల - పాండురంగస్వామి రోడ్ | 46 | 37 | పూర్తి చేయబడినది |
| 6 | పింపల్‌కుట్టి - అంబారి | 62 | 58 | పూర్తి చేయబడినది |
| 7 | ధర్మాబాద్ - ఆలంపూర్ రోడ్ | 511 | 433 | 500 కి.మీ.మంజూరు చేయబడినది |
| 8 | జానకంపేట్ - బోధన్ | 33 | 28 | పూర్తి చేయబడినది |

# భవిష్యత్ ప్రణాళిక

**మనోహరాబాద్ – కొత్తపల్లి కొత్త లైను (151 కిమీ.)**





తెలంగాణలోని మెదక్ జిల్లా, గజ్వేల్‌లో 7 ఆగస్టు, 2016న జరిగిన కార్యక్రమంలో మనోహరాబాద్ – కొత్తపల్లిల మధ్య కొత్త రైల్వే లైను నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న గౌ॥ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

### కొత్త ప్రాజెక్టు యొక్క విశేషాంశాలు

- తెలంగాణ రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న కరీంనగర్ జిల్లా హెడ్‌క్వార్టర్స్‌కు రాష్ట్ర రాజధానితో నేరుగా అనుసంధానం
- ప్రముఖ పుణ్య క్షేత్రం వేములవాడకు నేరుగా అనుసంధానం
- మెదక్, సిరిసిల్ల మరియు సిద్ధిపేట జిల్లాల గుండా ప్రయాణం

### ప్రాజెక్టు పురోగతి

- మనోహరాబాద్ – దుద్దెడ సెక్షన్ మధ్య 65 కిమీ. పూర్తి చేయబడినది



# భవిష్యత్ ప్రణాళిక

అన్ని ప్రధాన మార్గాలలో డబుల్ లైన్ ట్రాక్‌లు

సంపూర్ణ విద్యుదీకరణ వ్యవస్థ

పలు నూతన శ్రేణి రైలు సర్వీసులు

స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ప్రయాణికుల సౌకర్యాలతో ఆధునీకరించబడిన స్టేషన్ భవనాలు







CLOTH MERCHANT





భారతీయ రైల్వే

